వెల : రూ. 15 /-

మహిళా గొంతుక

# మాతృక

MAHILA GONTUKA MATRUKA

సంపుటి : 1 సంచిక : 2 హైదరాబాద్ డిసెంబర్ - 2014 పేజీలు : 36 వెల : 15 రూ.లు



ఆమె వేళ్ళ చివర దీపాలు వేళ్ళాడతాయి
చెట్లు తలకిందులుగా పూస్తాయి
ఆ వేళ్ళు మనుషుల్ని గింజలుగా నాటుతాయి

మహిళా సంఘటిత శక్తి
ఉద్యమించే మహిళల ఊపిరి


మహిళా గొంతుక

# మాతృక

MAHILA GONTUKA MATRUKA

మహిళా గొంతుక మాతృక, సంపుటి :1, సంచిక : 2, పేజిలు : 36 హైదరాబాద్, డిసెంబర్ 2014



ఎడిటర్
చొప్పర పద్మ

సంపాదకవర్గం
వి. సంధ్య
ఎన్. విష్ణు
బి. రమాసుందరి
ఊకె పద్మ


## విషయ సూచిక


**మాతృక మాట**

కత్తి(ఆపరేషన్)కి ఉన్న విలువ మహిళల పునరుత్పత్తి హక్కులకు లేదా? 2

**విజ్ఞప్తి**

మహిళా గొంతుక
**మాతృక** 5

**శ్రామిక**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో
మహిళల సాధికారత – పరాధీనత ! – పి. టాన్యా 7

**వర్తమానం**

బాధితురాలినే ... ఎంతకాలం బాధ్యురాలిని చేస్తారు? (ఇఫ్లూ ఘటన) 13
– వి. సంధ్య

**వీలునామా**

ఆధునిక భారతదేశపు మొదటి ఉపాధ్యాయిని 16
వీరాంగన సావిత్రీబాయి పూలే – అనిశెట్టి రజిత

**కథ**

ప్రారంభోత్సవం మూలం : సునీత బాలకృష్ణన్ 18
అనువాదం: రమాసుందరి

**దూరపు కొండలు**

కార్పోరేట్ కబంధ హస్తాల్లో మాతృత్వం – బి. పద్మ 21

**పుస్తక సమీక్ష**

హిజ్రా సమూహ జీవిత సంగ్రహం 23
నిజం చెప్తున్నా ఒక హిజ్రా ఆత్మ కథ – సహజ

**బతుకు**

ప్రాణం ఖరీదు ... – అరుణ అత్తలూరి 26

**విశ్లేషణ**

ఇంకెంత దూరం ...? – వి. పద్మ 29

**ఉద్యమ పథంలో** **30**


చదవండి!
చదివించండి!!

మహిళా గొంతుక
**మాతృక**


డిటిపి & డిజైనింగ్
**ధరణి గ్రాఫిక్స్**

ముద్రణ : **నవ్య ప్రింటర్స్,**
హిమాయత్ నగర్, హైదరాబాద్ – 29


**మా చిరునామా**


మహిళా గొంతుక
**మాతృక**
H.NO. 1-9-295/19/A-1,
SRILAXMI NILAYAM,
VIDYANAGAR,
DIST - HYDERABAD-44.
TELANGANA STATE.
Ph. 040 - 27668471
e-mail :
padmapow@gmail.com

# కత్తి(ఆపరేషన్)కి ఉన్న విలువ మహిళల పునరుత్పత్తి హక్కులకు లేదా?

సమాజం దృష్టిలో ...
ఒకనాడు సంతానం లేకపోతే ఆ స్త్రీని 'గొడ్రాలివి' అన్నారు.
ఒకవేళ వున్నా మగ సంతానం లేకపోతే ఆమె చావుకొచ్చిందే
నేటి 'ఆధునిక' సమాజంలో...
జనాభా అదుపుకోసం స్త్రీ పునరుత్పత్తి హక్కులపైనే దాడి!
ఔరా! ఈ పితృస్వామ్యపు కత్తికి రెండు వేపులా పదును !!
జనాభా అదుపు పేరుతో మహిళల పునరుత్పత్తి హక్కులపై దాడి!

ప్రపంచంలో జనాభా అత్యధికంగా వున్న దేశాలలో చైనా తర్వాత భారతదేశం రెండోది. 2030 నాటికి చైనాను కూడా మించిపోతుందని పాలకులు బెంగపెట్టేసుకున్నారు. ఎందుకంటే చైనా 'ఒక్క బిడ్డ' సిద్ధాంతం నిర్బంధంగా అమలు జరుపుతోంది. నిర్బంధం లేకుండా స్వచ్ఛందంగా అమలుజరిపితే అభ్యంతరం వుండాల్సిన అవసరం లేదు. ఆ ఒక్క బిడ్డ – మగబిడ్డే కావాలంటూ పుట్టిన ఆడసంతానాన్ని పురుట్లోనే చంపివేయటంతోనే చిక్కంతా!! మనదేశంలో అపరిమితమైన జనాభా స్త్రీల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటుందని చెబితే ఆనాడు 'నారుబోసినవాడే నీరు పోస్తాడు' అంటూ ఫ్యూడల్ భావాలు ప్రచారం చేశారు.

భారత పాలకులు సైతం జనాభా అదుపుకోసం కంకణం కట్టుకున్నారు. చైనాను ఆదర్శంగా చెబుతున్నారు. 'సోషలిజం పేరుతో వున్న పెట్టుబడిదారీ దేశంగా దాని పేరుతో సమర్థించుకోవచ్చని చూస్తున్నారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ హయాంలో 'అభివృద్ధి పేరుతో పాలకులు సాగిస్తున్న విధ్వంసాన్ని, వ్యవసాయరంగాన్ని దెబ్బతీసి వాణిజ్య వ్యవసాయాలను అమలు జరుపుతున్న తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. రాబోయే ఆహార సంక్షోభం పట్ల కలత చెందుతున్నారు. దీనికి స్పందిస్తూ అమెరికా అధ్యక్షుడు ఆ మధ్యనో దఫా మాట్లాడుతూ – భారతీయులు తెగ తింటున్నారు. జనాభాని అంతు లేకుండా కనిపడేస్తున్నారంటూ అవాకులు – చెవాకులూ ప్రేలాడు. వీటన్నింటికి పునాది – అభివృద్ధి నిరోధక, పితృస్వామ్యపు ఆర్థికవేత్త మాల్థూస్ ముందుకు తెచ్చిన జనాభా సిద్ధాంతం! ఆర్థికవ్యవస్థ అర్థమెటిక్ పద్ధతిలో 1,2,3,4,5 – అభివృద్ధి చెందుతుంటే – జనాభా బీజగణిత పద్ధతిలో 2,4,16,25 పద్ధతిలో పెరుగుతుందన్నాడు. కనుక జనాభాను అదుపు చేయాలన్నాడు.

భూమితల్లి బిడ్డలందరికీ కష్టజీవులందరికీ వనరుల సమాన పంపిణీ జరిగితే, వాటిని ప్రతివాడు కష్టించి సద్వినియోగం చేస్తే జనాభా ఏ పద్ధతిలో పెరిగినా అంత ఇబ్బంది కాబోదు. అయితే శాస్త్రీయమైన, క్రమపద్ధతిలో స్త్రీ పురుషుల హక్కులకు భంగం వాటిల్లని పద్ధతిలో జనాభా పెరుగుదలను అదుపు చేయవచ్చు. అలాగాకుండా నిర్బంధంగా స్త్రీల పట్ల వివక్షతో పితృస్వామిక పద్ధతిలో, భారతదేశంలో జనాభా అదుపు చేయటానికి పాలకులు కుటుంబ నియంత్రణ పద్ధతులను అమలు జరుపుతున్నారు.

ఎమర్జెన్సీ హయాంలోనే యిది ప్రారంభమయ్యింది. నాటి (మహిళా) ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదంటూ కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టులు 'పవిత్రమైనవంటూ' పేదలకు 'నీతిపాఠాలు' వల్లించే పాలకులు తాము మాత్రం కోర్టు తీర్పులు అమలు చేయరు. ఇందిరాగాంధీ కోర్టు తీర్పు ప్రకారం రాజీనామా చేయకుండా దేశంలో అత్యవసర పరిస్థితి

(ఎమర్జెన్సీ) ప్రకటించింది. మాట్లాడితే (ఎదురు తిరిగితే) కాల్చివేయమని ఆదేశాలిచ్చింది. తల్లి అధికారం అండతో ఆమె కొడుకు సంజయ్ గాంధీ 'పురుము పురిమి మంగలం మీద పడినట్లు' దేశంలో కుటుంబ నియంత్రణ అమలు చేయాలంటూ విరుచుకుపడ్డాడు. వివాహం కాని యువకులకు, సంతలకు వెళ్ళిన ఆదివాసీ యువకులకు సైతం నిరంకుశంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారు. ఆ తర్వాత కూడా ప్రోత్సాహకాల పేరుతో కుటుంబ నియంత్రణ అమలు చేస్తున్నారు. ప్రస్తుతం 'పిచ్చి ముదిరి రోకలి తలకు చుట్టుకోమన్నట్లు' ఆ జనాభా నియంత్రణ విధానాలు నిరంకుశంగా, పాశవికంగా స్త్రీలపై అమలు జరుపుతున్నారు. దీనికి 'జనాభా స్థిరీకరణ' విధానాలని ముద్దు పేరు తగిలించారు.

కుటుంబ నియంత్రణ కోసం పురుషులకు జరిపే ఆపరేషన్‌ను వేసక్టమీ అంటారు. స్త్రీలకు జరిపే ఆపరేషన్‌ను ట్యూబెక్టమీ అంటారు. సాధారణంగా స్త్రీలకు జరిపే ట్యూబెక్టమీ ఆపరేషన్ కంటే పురుషులకు నిర్వహించే వేసక్టమీ ఆపరేషన్ సులభమైన పద్ధతి. అపాయం లేని పద్ధతి. పురుషులు వారం పదిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది. స్త్రీలు ఆరు నెలల వరకు జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది. అయితే ఇటీవల లేప్రోస్కోపిక్ ట్యూబెక్టమీ అనే పద్ధతి ద్వారా స్త్రీల ఆపరేషన్ కూడా గతం కంటే సులభంగా మారిందని ప్రచారం చేస్తున్నారు. ఈ ఆపరేషన్లు పరిశుభ్రమైన వాతావరణంలో, శుభ్రమైన పరికరాలతో నిర్వహించాలి. రోజుకు ఎన్ని ఆపరేషన్లు చేయాలి. పరికరాలను ఎలా మార్చాలి అనే విషయంలో కోర్టు ఆదేశాలిచ్చింది. కాని వాటిని ఆపరేషన్ చేసే వైద్యులు (సర్జన్లు) పాటిస్తే కదా! కాని కొందరు సర్జన్లు పశువుల్లా వ్యవహరిస్తున్నారు. గుంజకు కట్టి బలవంతంగా పశువుకు చేసినట్లు స్త్రీల ఆపరేషన్లు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. స్త్రీల మరణాలకు కారణమవుతున్నారు. అందునా అణగారిన ఆదివాసీ తల్లులు వాటికి బలవుతున్నారు. వీటికోసం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (స్టెరిలైజేషన్) శిబిరాలు నిర్వహిస్తున్నారు.

అలాంటి వాటిలో ఒకటి : ఇటీవల ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బిలాస్‌పూర్ జిల్లా, తాఖత్‌పూర్ బ్లాకులో పాడుబడిన ఆస్పత్రిలో నిర్వహించిన శిబిరం. ఈ శిబిరానికి 83 మంది ఆదివాసీ మహిళలను నిర్బంధంగా, లంచాలు ఎరచూపి, మోసంతో తరలించారు. మురికి ఓడుతున్న నేలపై (గచ్చు) వరుసలో పడుకోబెట్టి సర్జన్లు ఐదు గంటల్లో అందరి ఆపరేషన్లు ముగించారు. ఆ మరుసటి రెండు రోజుల్లో వారిలో 13 మంది స్త్రీలు మరణించారు. 20 మంది స్త్రీల పరిస్థితి విషమంగా తయారయ్యింది. ఈ ఆపరేషన్ల తంతు నిర్వహించిన డాక్టరు సం॥లో ఇంతకు ముందు వ్యక్తిగతంగా, స్వయంగా 50 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాడు. ప్రస్తుతం అతన్ని అరెస్టు చేశారు. మరణించిన కుటుంబాలకు కొంత నష్టపరిహారం పడేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 'జనాభా స్థిరీకరణ' పేరుతో సాగిస్తున్న విధానాల వైఖరిని ఛత్తీస్‌ఘడ్ ఘటన స్పష్టం చేస్తున్నది. జనాభా నియంత్రణ విధానాలను అమలు జరిపేటప్పుడు ప్రజలు – ముఖ్యంగా స్త్రీల ఆరోగ్యం, వాళ్ళ హక్కుల అమలుపట్ల కీలకమైన శ్రద్ధ వహించాలి. కాని పాశవికమైన కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. పేద స్త్రీలను పశువును చూసినట్లు చూస్తున్నారు.

ఈ ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్లను 'సర్జన్లు' అని పిలవటం కూడా సందేహమే. మార్గదర్శక సూత్రాలు ముఖ్యంగా సుప్రీంకోర్టు రోజుకు 30 ఆపరేషన్లు మించి చేయరాదని, ఒక పరికరంతో 10 కంటె ఎక్కువ ఆపరేషన్లు నిర్వహించరాదని పరిమితి విధించటం జరిగింది. ఈ డాక్టర్లు వీటిని ఉల్లంఘిస్తున్నారు. పైగా ఐదు గంటల సమయంలోనే 83 ఆపరేషన్లు – ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి నాల్గు నిమిషాలకో ఆపరేషన్ చేశారు. వీటికి కేవలం మూడు లాప్రోస్కోపిక్ పరికరాలు మాత్రమే వాడారు. అంతేగాదు, ఆపరేషన్‌కు ముందు ఆ స్త్రీల ఆరోగ్య పరిస్థితి పరీక్షలు జరపలేదు. ఆపరేషన్ తర్వాత నాల్గు గంటల సమయం డాక్టర్ల పర్యవేక్షణ అవసరం. 40 గంటలలోపు తిరిగి మరోసారి సందర్శించాలి. లేకుంటే సమస్యలెదురైతే మరణం తప్పదు. ఇదే రాష్ట్రంలో దీనికి ముందు మరోసారి ఒకే రోజులో సర్జన్లు 600 ఆపరేషన్లు నిర్వహించినట్లు రిపోర్టులు కూడా ఉన్నాయి.

ఇతర అనేక రాష్ట్రాల్లో  జరుగుతున్న ఘటనల్లో ఇదొక భాగం మాత్రమే. జనాభా నియంత్రణ విధానంలో మానవతావాద, స్త్రీల ప్రయోజనాల ప్రాధాన్యతతో కూడిన వైఖరి అవలంభించాలనే అంతర్జాతీయ, జాతీయ సంస్థల ఒప్పందాలు కూడా భారత పాలకులు వదిలేశారు. ఇందిరా హయాంలో  జరిగిన ఘటనలు ఒక ఉదాహరణ. దీని తర్వాత

1994 సం॥లో జనాభా – అభివృద్ధి అనే అంశంపై ఈజిప్టులోని కైరో నగరంలో ఐక్యరాజ్యసమితి కాన్ఫరెన్స్ జరిగింది. జనాభా నియంత్రణ విధానాలన్నింటిలో స్త్రీ పునరుత్పత్తి (సంతానోత్పత్తి) హక్కులు, ఆరోగ్యం, స్త్రీ- పురుష సమానత్వ అంశాలకు కట్టుబడి వుంటామని 178 దేశాలతో పాటు భారతదేశం కూడా అంగీకరించింది. దీని తర్వాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రోత్సాహకాలు (డబ్బు) ఇచ్చే విధానాలు, ఆపరేషన్ల కోటాలు నిర్ణయించే విధానాలు రద్దు చేసేందుకు అంగీకరించింది. బదులుగా స్త్రీలకు సురక్షితమైన కుటుంబనియంత్రణ సాధనాలు సమకూర్చేందుకు సమ్మతించింది.

2000 సం॥లో అధికారంలో ఉన్న యన్.డి.ఎ కూటమి (బిజెపి నాయకత్వం) ప్రభుత్వం ప్రకటించిన జాతీయ జనాభా విధానం కూడా ఈ వైఖరిని అంగీకరించింది. దానికి తోడు దీనికి విద్య, పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీటి సౌకర్యం, గృహవసతి, మహిళా సాధికారత అంశాలను కూడా జతచేస్తానని ప్రకటించింది. కాని "మాటలు కోటలు దాటుతాయి. చేతలు గుమ్మం కూడా దాటవు" అన్నట్లు ఈ రోజు ప్రతి ఐదుగురు మహిళలలో ఒకరికి (20%) సురక్షిత కుటుంబ నియంత్రణ అందుబాటులో లేదు. అనేక రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు టార్గెట్లు (కోటా) నిర్ణయించటం, బహుమతుల ఆశలు చూపటం యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. కేంద్ర మంత్రి హర్షవర్ధన్ యిటీవల – ఇద్దరు సంతానానికి మించి కల్గిన యం.ఎల్.ఏ, యంపిలను అనర్హులుగా పరిగణించే 1992 నాటి బిల్లును పునరుద్ధరిస్తామని మాట్లాడాడు. చేసిన బాసలు మర్చిపోయారు. ఇప్పటికే ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్తాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పంచాయితీరాజ్ చట్టం పేరుతో ఈ విధానం అమలు జరుగుతున్నది. ఈ రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ శిబిరాలు కూడా నిర్వహిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ కూడా ఇదే కోవలో ఉన్నాయి. అప్పుడప్పుడు ఛత్తీస్‌ఘడ్ లాంటి ఘటనలు వినపడుతూనే వున్నాయి.

అమానుషమైన ఈ విధానాలన్నింటిలో సాధారణ అంశం – *కత్తి (ఆపరేషన్) కి గల విలువ మహిళ హక్కుల పట్ల లేకపోవడమే.* ఈ అమానుషత్వానికి బలవుతున్నది ఎల్లప్పుడూ పేద మహిళలు అందునా ఆదివాసీ మహిళలే. డబ్బు వెదజల్లటం ద్వారా విషయం తెలియని అమాయక స్త్రీలను ఆకర్షిస్తున్నారు. సులభమైన, తక్కువ ప్రమాదకరమైన పురుషుల వేసక్టమీ పద్ధతి వుండగా స్త్రీలను మాత్రమే నిర్బంధంగా కుటుంబాల పరిమితికి బాధ్యులను చేస్తున్నారు. స్త్రీ – పురుష సమానత్వం గురించి బూటకపు కబుర్లు చెబుతున్నారు. ప్రతి ఏడాది పురుషులకు జరిపే వేసెక్టమీ ఆపరేషన్ల కంటే స్త్రీలకు జరిపే ట్యూబెక్టమీ ఆపరేషన్లు 19 రెట్లు అధికంగా నిర్వహిస్తున్నారు. దీనికి పురుషుల లైంగికశక్తి సన్నగిల్లుతుందనే ఛాందసవాద అవగాహన కొందరు పురుషుల్లో వుంది. దానినే స్త్రీలు కూడా అమాయకంగా నమ్ముతున్నారు. ప్రజల, స్త్రీల ఆందోళన తర్వాత ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఆరోగ్యశాఖ అధికారులపై చర్యలు తీసుకుంది. కాని తమ విధానాల లోపం మరుగుపర్చుకున్నది. స్త్రీల పునరుత్పత్తి హక్కులు, ఆరోగ్యం పట్ల స్పష్టమైన పూర్తి అవగాహన, జనాభా నియంత్రణ, ఆరోగ్య పథకాలలో ఈ వైఖరి కేంద్ర బిందువుగా వుండాల్సిన అవసరం ఉంది. కాని అర్ధ వలస భూస్వామ్య వ్యవస్థ ప్రధానంగా భూస్వామ్య పితృస్వామిక భావజాలం పునాదిపై ఆధారపడి వుంది. మహిళలు చైతన్య వంతులై తమ హక్కుల గళం విప్పాలి. సమరశీల, ఐక్య పోరాటాలకు ముందుకు రావాలి. లేకుంటే ఈ వ్యవస్థలో పాలకులు, ఆధిపత్యశక్తులు స్త్రీ–పురుష సమానత్వ భావన, దృక్పథంతో పథకాలు అమలు జరుపుతారనుకుంటే భ్రమ. మహిళాసంఘాలు, కార్యకర్తలు మహిళల హక్కులపట్ల చైతన్యం కల్గించాలి. ఆ హక్కుల పోరాటాలకు సకల రంగాలలో స్త్రీ పురుష అసమానతకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్మించాలి. ◆


**రచనలు పంపాల్సిన చిరునామా :**
**ఎడిటర్**
మహిళా గొంతుక
మాతృక
H.NO. 1-9-295/19/A-1, SRILAXMI NILAYAM,
VIDYANAGAR, DIST - HYDERABAD-44, TELANGANA .
Ph. 040 - 27668471 e-mail : padmapow@gmail.com



మహిళా గొంతుక
మాతృక
చదవండి, చదివించండి, చదివి వినిపించండి.
చందాదారులుకండి... చందాదారులను చేర్పించండి
H.NO. 1-9-295/19/A-1, SRILAXMI NILAYAM,
VIDYANAGAR, DIST - HYDERABAD-44, TELANGANA .
Ph. 040 - 27668471 e-mail : padmapow@gmail.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mahila+Gontuka+Matruka+December+2014**

* * *